ఒక్కరోజులోనే 26 వాహనాల డెలివరీ

కస్టమర్లకు వాహనాలను అందజేస్తున్న మహీంద్రా షోరూం సిబ్బంది

ఖలీల్‌వాడి, మే 26 : జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌లో ఉన్న మహీంద్ర ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆధ్వర్యంలో ఆదివారం ఒక్కరోజే 26 మహీంద్ర ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో వాహనాలను కస్టమర్లకు ఆదివారం డెలివరీ చేశారు. ఈ సందర్భంగా సీవోవో డొక్క సాయినాథ్, సెల్స్ మేనేజర్లు మల్లికార్జున్, సుధాకర్ మాట్లాడుతూ.. భారతదేశంలో గంటలో ఈ మోడల్ కార్లను 50 వేల మంది కస్టమర్లు బుక్ చేసుకున్నారని తెలిపారు. ఈ కారు ధర రూ.7.49 లక్షల నుంచి రూ. 15.49 లక్షల వరకు ఉన్నదని, లీటర్‌కు 21.1 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని తెలిపారు. నిజామాబాద్‌లో ఊహించని రీతిలో బుకింగ్ కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీఈఎం మధుకర్, రవి, సేల్స్ ఆఫీసర్లు పాషా, సూర్యప్రకాశ్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో అక్షభ్యకు బంగారు పతకం

బంగారు పతకంతో అక్షభ్య

కంఠేశ్వర్, మే 26 : రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని గంగ స్థాన్ ఫేస్-2కు చెందిన తాళ్ల అక్షభ్యకు బంగారు పతకాన్ని సాధించాడు. రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన 2వ రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్ పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో అక్షభ్య బంగారు పతకాన్ని సాధించాడు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలి

- సీపీఐఎంఎల్ న్యూడెమెక్రసీ జిల్లాకార్యదర్శి భాస్కర్

సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

సిరికొండ, మే 26 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమెక్రసీ జిల్లాకార్యదర్శి భాస్కర్ అన్నారు. మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు. అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ అందజేయాలని డిమాండ్ చేశారు. పేదలు, ఉద్యమకారులకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.

గాలివాన బీభత్సం

- నేలకొరిగిన చెట్లు, స్తంభాలు
- ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు
- ఎగిరిపోయిన పలు షెడ్ల పైకప్పులు

రుద్రూర్‌లో ప్రధాన రహదారిపై కూలిన చెట్టు

రుద్రూర్/ కోటగిరి/ బోధన్/చందూర్, మే 26 : జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో బలమైన ఈదురుగాలులు, వర్షం ఆదివారం బీభత్సం సృష్టించాయి. బలమైన ఈదురుగాలులతో పాటు వర్షం కురవడంతో పలు చోట్ల నష్టం వాటిల్లింది. రోడ్లపై చెట్లు విరిగి పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో పలు వీధుల్లో చెట్లు విరిగిపడడంతో పలు ఇండ్లు ధ్వంసమయ్యాయి. అక్బర్‌నగర్‌లో ప్రధానరహదారిపై భారీ చెట్టు విరిగిపడడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అంబం గ్రామంలో చెట్టు విగిరి పడడంతో ఇల్లు ధ్వంసం కావడంతోపాటు విద్యుత్ స్తంభాలు నేలకొరిగి, తీగలు తెగిపోయాయి. అంబం శివారులో భారీ వృక్షం నేలకొరిగి ఆటో, రెండు ద్విచక్రవాహనాలు ధ్వంసమయ్యాయి. సులేమాన్‌నగర్‌లో గాలి వానకు వైకుంఠధామానికి ఉన్న పైకప్పు ఎగిరి రోడ్డుపై పడింది.
కోటగిరిలోని సర్కారు దవాఖానలో సమీపంలో ఉన్న భారీ చెట్టు కొమ్మ విరిగిపడింది. అదే చెట్టుకింద చెరకు రసం విక్రయించే యువకుడు తోపుడు బండిపై కూర్చొని ఉన్నాడు. చెట్టు నుంచి పడుతున్న గమనించిన యువకుడు.. ఒక్కసారిగా బండిపై నుంచి దూకి పరుగులు తీయడంతో ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు. గంటపాటు వర్షం కురిసింది. ఎండ తీవ్రతతో ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు కురిసిన వర్షంతో ఉపశమనం లభించింది. చందూర్‌లో మోస్తారు వర్షం కురిసింది.

సులేమాన్‌నగర్‌లో ఎగిరిపోయిన వైకుంఠధామం పైకప్పు

అంబంలో ఇంటిపై కూలిన చెట్టు, తెగిన విద్యుత్ తీగలు

బోధన్ పట్టణంతోపాటు సాలూరా మండలాల్లోని కొన్ని గ్రామాల్లో భారీ ఈదులుగాలులు వీచాయి. అక్కడక్కడా స్వల్ప వర్షం కురిసింది. దీంతో కొద్దిసేపు గ్రామాల్లో కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత

ఆర్మూర్‌టౌన్/ కంఠేశ్వర్/ సుభాష్‌నగర్, మే 26: పదోతరగతి, ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన వివిధ కులాల వారిని ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.

జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో గోసంగి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్సెస్సీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గోసంగి విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాజేశ్, రాష్ట్ర ముఖ్య సలహాదారుడు గంధం బుద్ధి రాజు, జిల్లా అధ్యక్షుడు ఈర్నాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మేరు సంఘం విద్యార్థులకు మేరు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలోని మేరు సంఘ భవనంలో ఆదివారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య హాజరై విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసినట్లు సంఘం అధ్యక్షుడు రవినాథ్ తెలిపారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికార్ గంగాధర్, సంఘం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలోని గీతాభవనంలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం - ఇందూరు ఆధ్వర్యంలో పదోతరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. పెద్ద రాంమందిర్ పీఠాధిపతి రామచంద్ర మహరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. మెజీషియన్ రంగనాథ్ ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శన ఆకట్టుకున్నది. సంఘం అధ్యక్షుడు కిరణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ప్రధానకార్యదర్శి సురేశ్, కోశాధికారి పుల్కల్ రమేశ్, జనగామ చంద్రశేఖర్ శర్మ, మేడిచర్ల ప్రభాకర్‌రావు, మల్లికార్జున్, చంద్రశేఖర్, ఉదయ్ బోధన్‌కర్ తదితరులు పాల్గొన్నారు.

గోసంగి కుల విద్యార్థులతో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సర్టిఫికెట్లు అందుకున్న మేరు కులస్తుల విద్యార్థులతో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

బ్రాహ్మణ విద్యార్థిని సన్మానిస్తున్న పెద్ద రాంమందిరం పీఠాధిపతి రామచంద్ర మహరాజ్



కమ్మర్‌పల్లిలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మోర్తాడ్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు



బోధన్‌లో సమావేశమైన పెంటాకలాన్ పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బోధన్/మోర్తాడ్/ఏర్గట్ల/ఆర్మూర్‌టౌన్/ ఖలీల్‌వాడి మే 26: జిల్లాలోని పలు చోట్ల పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. బోధన్ మండలం పెంటాకలాన్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2005-06 టెన్త్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బోధన్‌లో నిర్వహించారు. పెంటాకలాన్ జడ్పీహెచ్ఎస్‌లో చదివిన పెంటాకలాన్, భూలక్ష్మిక్యాంప్, పెగడాపల్లి, లంగ్డాపూర్, బర్దిపూర్ తదితర గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ గురువులు రిటైర్డ్ ఎంఈవో శంకర్‌తోపాటు పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు.
కమ్మర్‌పల్లి ఉన్నత పాఠశాలలో 2008-09 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులు పురుషోత్తం శర్మ, రవీందర్, సాయన్న, గోపి, పవన్, శైలజ, లక్ష్మి, నరేశ్, కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేసిన విద్యార్థులు అమీర్, తేజ, రాకేశ్, నరేశ్, కిశోర్, మనీశ్, సుకన్య, పల్లవి, మనోజ, నవ్య పాల్గొన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠాలు నేర్పిన గురువులను సన్మానించారు.
ఏర్గట్ల మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2001-02 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు స్థానిక నరసింహ స్వామి ఆలయం వద్ద ఫంక్షన్ హాల్‌లో సమావేశమయ్యారు. పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు సత్తెనారాయాణ, భూమేశ్వర్, శంకర్, గోపీనాథ్, పూర్వ విద్యార్థులు చిలివేరి రాంప్రసాద్, రామకృష్ణ యాదవ్, దొబ్బల రాజన్న, రమేశ్, శ్రీనివాస్, ప్రవీణ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ ప్రభుత్వ పాఠశాల 1998-99 బ్యాచ్ విద్యార్థులు జీఆర్ గార్డెన్‌లో సిల్వర్ జూబ్లి వేడుకలను నిర్వహించారు. పూర్వ గురువులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నారాయణ, గైని రవి, నరహరి, భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలోని అరుణోదయ పాఠశాల 1998-99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ మారుతీగౌడ్ మరణించినందుకు సంతాపం ప్రకటించారు. తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు రాములు, సుధాకర్, చారి, భూమేశ్వర్, రోజారాణి, శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రసాద్, అరుణ, కవిత, స్వప్న, నవీన్, సంజు రాజ్, జ్ఞానేశ్వరి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్లలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

జిల్లాకేంద్రంలోని అరుణోదయ పాఠశాల 1998-99 విద్యార్థులు

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, BANDARI SURESH GANGARAM, H.No.6-91, SC WADA, Padkal (M) Jakranpally, (D) Nzb changed my name as BANDARI BHASKAR S/o.YELLAIAH.
NTZ-324694

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అందరూ ధ్యానం చేయాలి

ఆర్మూర్‌టౌన్,మే26: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ్ సిద్దుల గుట్టపై నవనాథ సిద్దేశ్వర మహ పిరమిడ్ శక్తి క్షేత్రంలో ధ్యానం, ఆత్మధ్యాన సందేశం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ పిరమిడ్ మాస్టర్ మధుసూదన్ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడంతో ఆత్మజ్ఞానం పొందవచ్చని అన్నారు. ధ్యానం ప్రతి రోజూ చేయాలని సూచించారు.

కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడు స్వామిగౌడ్

బోధన్ రూరల్, మే 26: సాలూరా మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం (లైబ్రరీ) అభివృద్ధి కమిటీని ఆదివారం శాశ్వత సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన లైబ్రరి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా మల్లెపూల స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్ (తేజ), ఉపాధ్యక్షులుగా కరణం అశోక్, బాబా, ఇల్తేపు రమేశ్, శివకాంత్‌పటేల్, సంయుక్త కార్యదర్శిగా వడ్ల దత్తురాం, నజీర్, ముఖ్య సలహాదారులుగా ఇల్తేపు శంకర్, ప్రజ్ఞాశ్రీ రాజు, సింగడి పాండు, బొర్ర గంగారాం, అల్లె రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంగు మహరాజ్, కేజీ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ వాసికి డాక్టరేట్



షఫీ

భీమ్‌గల్, మే 26: మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ షఫీని గౌరవ డాక్టరేట్ వరించింది. 30 ఏండ్లుగా విద్యారంలో సేవలందిస్తున్న క్రమంలో గుర్తింపుగా చెన్నైలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ కేటగిరీలో గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. ఈనెల 25న చెన్నైలోని భారతీయ విద్యాభవన్‌లో నిర్వహించిన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో భాగంగా వైస్‌ఛాన్స్‌లర్ చేతుల మీదుగా షఫీ డాక్టరేట్‌ను అందుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సన, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రకాశ్ పాల్గొన్నారు.

కురమ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సంతోష్

బోధన్ రూరల్, మే 26: కురమ రాజ్యాధికార పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం కల్దుర్కి గ్రామానికి చెందిన సిరివేసు సంతోష్ కురమ ఎన్నికయ్యారు. ఆయనకు వ్యవస్థాపక అధ్యక్షుడు మిర్యాల నవీన్ కుర్మ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిరివేసు సంతోష్ మాట్లాడుతూ గొర్రెల కాపరులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యల పరిష్కారం, కురమ హక్కుల సాధన కోసం పోరాటం చేస్తానని అన్నారు.

నీలా గ్రామ శివారులో సైలానీ బాబా దర్గాను శనివారం రాత్రి చార్మినార్ పాత బస్తీ ఎంఐఎం ఎమ్మెల్యే మీర్‌జుల్ఫఖర్ అలీ దర్శించుకున్నారు. దర్గాపై చాదర్ కప్పి మొక్కులు చెల్లించుకున్నారు. - రెంజల్, మే 26

నిజామాబాద్ రూరల్ మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో బీరప్ప ఆలయ వార్షికోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆదివారం ఆలయంలో పూజలు చేశారు. ఏడు రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని కుల సంఘ పెద్దలు తెలిపారు. - సారంగాపూర్, మే 26

విద్యుత్ మరమ్మతు పనుల పరిశీలన

ఖలీల్‌వాడి, మే 26 : నగరంలోని సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్‌లో 5 ఎంఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 3.15 ఎంబీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నాడు. ఇందుకు సంబంధించిన మరమ్మతు పనులను విద్యుత్ శాఖ ఏడీ రాజశేఖర్ ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలోని సుభాష్‌నగర్, హమాల్‌వాడి, కంఠేశ్వర్, నాందేవ్‌వాడ, విద్యుత్‌నగర్, బ్యాంకు కాలనీ, పాములబస్తీ తదితర ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆయన వెంటి అధికారులు, సిబ్బంది రవీందర్, శ్రీనివాస్‌రావు, గంగాశేఖర్, దేవదాస్, గజేందర్, రమేశ్, సంజీవ్, ప్రేమ్‌లాల్, దశరథ్, కృష్ణయ్య, సుధాకర్, పరమేశ్ పాల్గొన్నారు.

చంద్రసింహాకు ఘననివాళి

ఖలీల్‌వాడి, మే 26 : మున్సిపల్ కార్మికుడు, సీఐటీయూ నాయకుడు చంద్రసింహ సంతాపసభను సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రసింహా చిత్రపటానికి సీఐటీయూ నాయకుడు రమేశ్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్మికులు నిత్యం పని భారంతో కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేక సతమతమవుతున్న సందర్భంలో వారి హక్కుల కోసం చంద్రసింహా పోరాడారని అన్నారు. కార్యక్రమంలో భూపతి, ఏక్‌నాథ్, శంకర్, మోహన్, అనిల్ పాల్గొన్నారు.

గ్రూప్-1, 2 నమూనా గ్రాండ్ టెస్ట్

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

డిచ్‌పల్లి, మే 26 : తెలంగాణ యూనివర్సిటీలో గిరిజన శక్తి విద్యార్థి సంఘం, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గోల్కొండ అకాడమీ వారి సౌజన్యంతో రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ -1, 2 నమూనా గ్రాండ్ టెస్ట్‌ను ఆదివారం నిర్వహించారు. పరీక్షలను గిరిజన శక్తి విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీనూరాథోడ్ పర్యవేక్షించారు. గ్రూప్ -1, 2తోపాటు ఇతర పోటీపరీక్షలకు ఈ నమూనా పరీక్ష ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అభ్యర్థుల్లో దాగి ఉన్న భయాన్ని తొలగించేందుకు, పరీక్షపై అవగాహన కల్పించేందుకు నమూనా పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు సాగర్‌నాయక్, రాజేందర్, నిర్వాహకులు లక్ష్మణ్, శ్రీకాంత్ మోహన్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పోచమ్మ పండుగ

చంద్రాయన్‌పల్లిలో బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

ధర్పల్లి (సిరికొండ)/ ఇందల్వాయి/ కోటగిరి, మే 26 : సిరికొండ, ధర్పల్లి తోపాటు పలు గ్రామాల్లో, డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్, అమృతాపూర్, ఇందల్వాయి మండలంలోని చంద్రాయన్‌పల్లి, అన్సాన్‌పల్లి గ్రామాల్లో పోచమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు డప్పువాయిద్యాల మధ్య బోనాలను ఊరేగించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. పొతంగల్ మండల కేంద్రంలోని బారడి పోచమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో పూజలు చేశారు.

లారీని ఢీకొట్టిన టాటాఏస్.. ఒకరి మృతి

ముప్కాల్, మే 26: 44వ నంబరు జాతీయ రహదారిపై మెండోరా మండలం దూదిగాం శివారులో నిలిచి ఉన్న లారీని టాటాఏస్ వాహనం ఢీకొట్టింది. దీంతో టాటాఏస్ డ్రైవర్ పడమటి సందీప్(26) మృతి చెందినట్లు మెండోరా ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. వర్ని మండలం జలాల్‌పూర్ గ్రామానికి చెందిన పడమటి సందీప్ డెలివరీ డాట్‌కాం అనే సంస్థలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం నిజామాబాద్ నుంచి ఇచ్చోడకు పార్సిల్‌ను టాటాఏస్‌లో తీసుకెళ్తున్నాడు. మెండోరా మండలంలోని దూదిగాం వద్ద మరోవాహనాన్ని ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో ఆగి ఉన్న లారీని వెనుకనుంచి ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన సందీప్‌ను పోలీసులు నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం నిజామాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. సూచికలు ఏర్పాటు చేయకుండా రోడ్డుపై నిలిపిన లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి పడమటి సాయిలు ఫిర్యాదు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ఆర్మూర్‌టౌన్,మే26: మోర్తాడ్‌కు చెందిన లోక్‌వల్ చందు(30) చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. చందు ఆదివారం మోర్తాడ్ నుంచి ఆర్మూర్ వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. పెర్కిట్ శివారులో బైక్ అదుపు తప్పి కిందపడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. చందును స్థానికులు జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యానికి బానిసై ఆత్మహత్య

ఆర్మూర్‌టౌన్,మే26: పట్టణంలోని ఒడ్డెర కాలనీకి చెందిన నర్ర రాజేందర్(50) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొన్ని నెలలుగా రాజేందర్ మద్యానికి బానిసయ్యాడు. ఆదివారం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య నర్ర గంగు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో రవి కుమార్ తెలిపారు.

ఒకరిపై పోక్సో కేసు నమోదు

ఆర్మూర్‌టౌన్,మే26: పట్టణంలోని రాజరాం నగర్‌లో ఓ బాలిక(12)పై లైంగికదాడికి పాల్పడిన కేసులో వ్యక్తిపై పోక్సో చట్టంకింద కేసు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. శనివారం బాలిక తల్లిదండ్రులు రోజువారి పనిలో భాగంగా కూలీ పనులకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన నిందితుడు బాలికకు మాయమాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో రవి కుమార్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ముప్కాల్, మే 26: మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను రెవెన్యూ సిబ్బంది శనివారం సీజ్ చేసినట్లు తహసీల్దార్ వనజా రాణీ తెలిపారు. వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో జింక మృతి

బోధన్ రూరల్, మే 26: సాలూరా మండలంలోని అంతర్‌రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వాహనం ఢీ కొని జింక మృతి చెందింది. స్థానికులు జింకకు అంత్యక్రియలు నిర్వహించారు.